RNI No. APTEL/2003/12253

# భావ వీణ

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 16 Issue No. 6(2) Monthly June 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500



## ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Telugu Literary, Culture & Language Study

(తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

కె. సురేశ్ కుమార్

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 16 - Issue. 6(2) - June 2019 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-



## EDITORIAL BOARD

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San).,
   M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil
   (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics
   and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. రాయల కాలంలో ఆహార విధానం | - శ్రీగాకోళపు సత్యభగవాన్ | 5 |
| 2. "స్వప్నవాసవదత్త నాటక లక్షణాలు" | - బి. సుజాతమ్మ | 8 |
| 3. ఆత్రేయ నాటకాలు - ఇతివృత్తం | - వై. దివ్య | 13 |
| 4. "రాముడినే హేతువడిగిన నార్లవారి సీత" | - డాక్టర్. మండి అన్వర్ హుసేన్ | 20 |
| 5. వేమన - తిరువళ్లువర్ సాహిత్యం - కవితాదృక్పథం | - సి. లక్ష్మీపతి | 24 |
| 6. షికారీల సామాజిక జీవనం - విశ్లేషణ | - జి. రవీంద్ర | 35 |
| 7. ప్రపంచీకరణ - తెలుగు సంస్కృతి - భాషలో వస్తున్న మార్పులు | - డా॥ కె.సురేష్ కుమార్ | 43 |
| 8. హంసీ శబరి | - ఇందిర | 49 |
| 9. మైనారిటీవాద సాహిత్యంలో తొలి పొద్దు సత్యాగ్ని | - పలుకూరు కాంచన | 63 |
| 10. భారతఫలం | - డా॥ ఎన్. మృదుల | 67 |
| 11. పిల్లల్లో భాషా వికాస రూపాలు మరియు దృక్పథాలు | - డాక్టర్ రాజు బోళ్ళ & డాక్టర్ బి. ప్రసాద్‌బాబు | 73 |
| 12. ఆధునిక సాహిత్యం-స్త్రీ చైతన్యం | - బి. వీరన్న | 76 |
| 13. అన్నమయ్య సాహిత్యం - లక్ష్యసాధన | - డా॥ విస్తాలి శంకరరావు | 80 |
| 14. బంజారాల తీజ్ పండుగ | - కొర్ర ఝాన్సీ | 86 |
| 15. వైర భక్తి - నిర్హేతుక కరుణ : పోతన, అన్నమయ్య | - హరిత భట్లపెనుమర్తి | 90 |
| 16. తెలంగాణ కథలు - విభక్తి స్వరూపం | - భారతి | 95 |
| 17. విమర్శకునిగా - పరిశోధకునిగా - సవ్వప్పగారి ఈరన్న | - కుంచపాళ్ళ రాము | 100 |
| 18. శ్రీ బండి నారాయణస్వామి జీవితం - సాహిత్య పరిచయం | -ఎస్. రామాంజనేయులు | 107 |
| 19. "శిశుపాల సంహారం" | - డా॥ టి. మాల కొండయ్య | 110 |
| 20. త్రిలింగశబ్దానుశాసనం- వైభక్తిక వైశిష్ట్యం | - గంగిశెట్టి లక్ష్మీనారాయణ | 112 |

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# ప్రపంచీకరణ - తెలుగు సంస్కృతి - భాషలో వస్తున్న మార్పులు

- డా॥ కె.సురేష్ కుమార్, శాఖాధిపతి, తెలుగు విభాగం, టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు, ప్రకాశం.

ఏ జాతైనా అనుభవాల నేపథ్యంలో ఉత్తమ లక్షణాలను అలవరచుకుంటుంది, ఉన్నతంగా ఎదుగుతుంది. ఈ ఎదిగే క్రమం సమాజంలోని అన్ని రంగాల్లో కనిపిస్తుంది. అదే వారి సంస్కృతి. కూడు, గుడ్డ, గూడు చుట్టు పక్కల వారికి ఆదర్శంగా నిలవటం, అంతిమంగా మనిషిని మనిషిలా గౌరవించటం ఉత్తమ సంస్కృతిగా చెప్పొచ్చు.

భాషకి సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది. ఒక జాతి అంతరంగిక విలువలు, జీవన విధానాలు, స్వభావాలు, సంప్రదాయాలను తెలుపుతుంది. సంస్కృతి వారసత్వంగా వస్తుంది. ఒక భాష మాట్లాడే వారి నుంచి మరో భాషను మాట్లాడే వారిని వేరుగా నిరూపించే గుర్తే సంస్కృతి. ఇది భాష ద్వారానే వెల్లడౌతుంది. భాష సంస్కృతి పరస్పరాధారాలు. సమాజంలో వచ్చే మార్పుల వలన భాషలో కూడా మార్పులు వస్తాయి. ఈ మార్పులు నిదానంగా చోటుచేసుకుంటాయి. భారతదేశంలో వివిధ జాతులు, భాషలు, ప్రాంతాలు ఇలా చాలా వాటిలో ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. అలాగే తెలుగు వారిలో కూడా ఈ వైవిధ్యం ఉంది. కులాలు ఆర్థిక అసమానతలు, ప్రాంతీయభేదాలు, ఆచారాలు, సాంప్రదాయాలు, మతాలు ఇలా ప్రతి విషయంలో వైవిధ్యం ఉంది. ముస్లింల పాలనలో, ఆంగ్లేయుల కాలంలో కొద్దిగా మార్పులు వచ్చాయి. ప్రపంచీకరణ యుగంలో ఈ మార్పులు పలు రంగాల్లో వేగంగా వస్తున్నాయి. వాటిని చూద్దాం :

## దుస్తులు :

తెలుగు వారి పంచె, చొక్కా, పైపంచ, జుబ్బా, గోశె, అడ్డపంచె, కోక, రవిక, రైక, బొందులు, పట్టీ, పట్టుపరికిణి, పట్టులంగా, లంగా, ఓణి వంటి దుస్తులు కొద్దిగా తగ్గుముఖం పట్టాయి. పంచె, చొక్కా, పైపంచ, లుంగీ లాంటివి ఉండగా ప్యాంట్, ఆధునిక పద్ధతిలో చొక్కా (SHIRT) వచ్చాయి.పెద్ద వాళ్ళు వేసుకునే ఖద్దరు బన్ని చేతులు లేకుండా,చేతులతో ఉండేవి.

నేడు బనియన్, Underwear, Suit, Tie, ఇంకా జీన్స్, Rags, Shorts, Nikkars సందర్భాన్ని బట్టి దుస్తులూ వచ్చాయి.

ఆడవాళ్ళకు Skirts, Gowns, Middies, Bra, Underwear, Lingerie, Sarees లో రకరకాల ప్రత్యేకత లుంచి తయారుచేస్తున్నారు. Spun, Polyster, Georgette, Shiffon, ఇలా దుస్తుల్లో పిల్లల నుండి పెద్దల వరకు పాశ్చాత్యుల దుస్తులు, 'ఫ్యాషన్స్' వచ్చాయి. ఆ క్రమంలో ఆ పదజాలంమతా చేరుతోంది. కాలాన్ని బట్టి వస్తుజాలం చేరినా మన భాషలో తగిన పదజాలం ఏర్పరచుకోవడంలో ఎదుగుదల కనిపించటంలేదు.

## కూడు :

ఇక్కడి వాతావరణానికి అనువుగా వేల సంవత్సరాల నుంచి అనేక ఆహార పదార్థాలు సిద్ధం చేసుకున్నారు. దానికి సంబంధించిన పదజాలం ఉంది.పాశ్చాత్య పోకడలు అలవాటు అయిన క్రమంలో Tiffion, Lunch, Dinner, Supper, Snaks, Salads, Fruits, Cakes, Bakes, Chips, Munching, Cool, Hotdrinks, Icecreams, Wings, Mutton, Chiken, Beaf, Pizza, Pastry, Burger, Finger, Noodles, Kfc Leg Peaces, Chiken Wings, ఇలా కొత్త వంటలు, పదార్థాలు, పానీయాలు, పదజాలం చేరాయి. చద్దన్నం, పెరుగు అన్నం, పెరుగు, మజిగా, చల్ల, పచ్చడి, కారం, పప్పు, కూర, పులుసు, రసం. చట్టి, పిడత, కుండలు, డేగిశాలు, గరిటె, తెడ్డు, మల్ల, పళ్ళెం, కంచం ఇలా వండే పదార్థాలు,వంట కుండలు,తినే విధానంలో మార్పు వస్తోంది.

ఇల్లు :

ఇళ్ళ నిర్మాణంలో ప్రపంచీకరణ కాలంలో చాలా మార్పులు వేగంగా వస్తున్నాయి. ఆర్థిక స్థోమత ఉన్నవారు నిర్మించుకునే ఇళ్ళు సామాన్యుల ఊహకు అందని వస్తువులతో నిర్మితమవుతున్నాయి. ఇళ్ళను పాశ్చాత్య పోకడలో కట్టడం,ఇంటి అలంకరణ సామాగ్రి పాశ్చాత్య పద్ధతుల్లో ఉంటున్నాయి. House, Villa, Palace, Bunglow, Lan, Barage, Portico, Hall, Varrendah, Dininghall, Kitchen, Drawingroom, Watinghall ఇలాంటి పదాలు చేరాయి. ఇంటిముందు అరుగులు అంతరించి పోయాయి. ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించే వస్తుసముదాయం ప్లాస్టర్ ఆఫ్ పారిస్, జిప్సమ్, మకప్పు Wallputty, రంగులు ప్లాస్టిక్ seiling, swimmingpool, ఇలా ఎంతో ఆధునికత, సాంకేతికత వస్తువుల రూపంలో చేరుతోంది. పర్యావరణ హితమైన ఇళ్ళు తగ్గిపోయాయి. అంతా సిమెంట్‌మయం అయిపోతుంది. భూగర్భ జలాలు ఇంకిపోయే పరిస్థితి వచ్చింది. పట్టణీకరణ పెరిగిన క్రమంలో గొడ్లు, కోళ్ళు, మేకలు లాంటివి తగ్గి కుక్కలు పెంచటం ఎక్కువయ్యింది. ఈ కుక్కలు దేశవాళీకాక Pomerion, Germanshepord, American Eskimo Dog, Bichonfries, Black Russion Terrior, Bluelacy, Bologhese, Boxer, Bullmastiff, Chow, Chowdachshund, Dalmation, Doborman Pincher, Dutun Shepherd, Finnish Lapphund, Finnish Spitz Goldader, Greyhound, Pug ఇలా ఇతర దేశ జాతుల కుక్కలు పెంచటం ఒక సంస్కృతిగా మారింది.

ఉదయం లేవగానే కంది, తుమ్మ, వేప, గానుగ, ఉత్తరేణి, ఇలాంటి పుల్లల చెట్ల పుల్లలతోను, అలాగే ఉప్పు, బూడిద, బొగ్గుతోనూ పళ్ళు తోముకునే సంస్కృతి ఇక్కడిది. వాటిల్లో ఉండే ఔషదగుణాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. వీటి స్థానంలో సామ్రాజ్య వాద దశలోనే (ఆంగ్లేయుల పాలనాకాలంలో) పేస్ట్, బ్రష్ చేరాయి. కోల్గెట్ పేస్ట్ ఈనాడు బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. స్థానికులు ఏ మొక్కలు, చెట్లతో, లేదా ఏ పదార్థాలతో పళ్ళు తోముకుంటున్నో వాటిని చేర్చి దేశీయ, విదేశీయ కంపెనీలు పేస్టులు రూపొందిస్తున్నాయి. Neem (వేప), Babool (తుమ్మ), Salt (ఉప్పు), Coal (బొగ్గు), Meswak, మొ॥ వాటితో బాటు colgate, closeup, pepsodent, dabwr, cibacce, baboolchlosodont, crest Mentadent, sensodyne, oral b, marris మొ॥ పేస్టులు వచ్చాయి.

**తయారుచేసే కంపెనీలు - ఉత్పత్తులు :**

| | | |
|---|---|---|
| Colgate-palmolive | : | Colgate, Ulramate, |
| Glaxo-smithkline | : | Aqva fresh, Macleans, Sensodyne |
| Unilever | : | Alm, Close-up, Mentadent, Pepsodent, Signal, Zendium |
| | | Balsara Hygene-Babool, Meswak, Promise |
| Dabur | : | Binaca |
| Procter & Gamble | : | Crest, Gleam, Oral-b |
| Johnson& Johnson | : | Euthymol |

ఇలా పలు కంపెనీల టూత్ పేస్టులు చేరాయి. గోపాల్ పళ్ళపొడి, స్థానిక పండ్లపొడులు మార్కెట్‌ని ఆక్రమించాయి.

జీవము ఔషద గుణాలున్న చెట్ల పుల్లలు వదలి ప్లాస్టిక్ బ్రష్‌లు, కుచ్చులు పెట్టి పళ్ళు తోముకునే సంస్కృతిని తెచ్చుకుంటున్నారు.

**కుటుంబ వ్యవస్థ :**

అతిధులను దేవుళ్ళలా చూసే సంస్కృతి ఇక్కడ ఉంది. ఈ సమాజం ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, వ్యవసాయ ప్రధానంగా సాగేది. సామ్రాజ్యవాద దశలో మొదలైన చదువులు, ఉద్యోగాలు, పారిశ్రామికంగా వ్యాపారాలు మొ॥ వాటి వలన పట్టణాలకు వలన మొదలైంది. క్రమంగా వ్యవసాయం లాభసాటిగా లేకపోవటం వలన కూడా వలసలు పెరిగాయి. ఫలితంగా ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవటం మొదలైంది.చిన్న కుటుంబాలు ఎక్కువయ్యాయి.

బంధుత్వాలు నిలుపుకోవడం గురించి పెద్దతరానికి ఉన్న శ్రద్ధ ఆప్యాయత నేటి తరాలకు ఉండటం లేదు. బంధువులని దగ్గరకు రానీయని వాతావరణం కని పిస్తుంది. పట్టణంలో నలుగురిలో గౌరవంగా ఉంటున్న తమదగ్గరికి పంచెలు కట్టుకుని పల్లెటూరి వాతావరణంతో, భాషతో వచ్చేవారి వలన తమ గౌరవానికి భంగకరంగా భావించే పరిస్థితి కనిపిస్తోంది. మనిషిని గౌరవించే స్థాయి నుండి వస్తువులనిగౌరవించే సంస్కృతికి ప్రపంచీకరణ తీసుకెళ్ళింది.

పేర్లు పెట్టే విషయంలో కూడా చాలా మార్పులు వస్తున్నాయి. పూర్వీకుల పేర్లు యథాతథంగా పెట్టు కోవడం ఇంతకుముందు ఉండేది. పాశ్చాత్యుల సావాసా లతో కొంతకాలం ప్రపంచీకరణ కాలంలో కొన్ని మార్పులు చూస్తాం. పెద్దల పేరులో ఒక అక్షరం కలిస్తే చాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇంకా వారికిష్టమైన రంగం. మనుషులు, ప్రదేశాలు, యంత్రాలు, వాటి విడిభాగాలు, బొమ్మలు, పూలు మొ॥ కలిసి వచ్చేలా ఈ మధ్య పేర్లు పెడుతున్నారు. దేవుళ్ళు, దేవతల పేర్లని కూడా తెలుగు సంప్రదాయానికి భిన్నంగా పలుకు తున్నారు. ఉదా : రామా, (Ram) వెంకటరెడ్డి అయితే (venkat) అని ఇలా ముద్దుగా పిలుచుకోవడం పూర్వం నుంచి ఉన్నా ఇప్పుడెక్కువయ్యింది. ఇది కుల పరంగా తక్కువగా చూడబడేవారికి పెంటయ్య,దిబ్బయ్య మొ॥ ఇబ్బందికరంగా అనిపించే పేర్లున్నవారు సంక్షిప్తంగా మార్చుకుని హాయిగా ఉండటానికి తోడ్పడుతుంది.అలాగే కొన్ని ఇంటి పేర్లు పంది, కుక్క, దుడ మొదలగునవి.

**పెళ్ళిళ్ళు :**

కులంలో మాత్రమే పెళ్ళిళ్ళు జరిగే దేశం ఇది. పై కులాలు కింది కులాల వారిని చేసుకోవచ్చు కింది కులాలు పై కులాల వారిని పెళ్ళి చేసుకునే పరిస్థితి అరుదు.

పెళ్ళిళ్ళు బ్రాహ్మణులచే ఇంటి దగ్గర, గుడి దగ్గర చేయించడం ఆచారం. చిన్న కులాల్లో పెళ్ళిళ్ళకి బ్రాహ్మ ణులు రావడం ఉండదు. కొన్ని పెద్ద కులాల్లో బ్రాహ్మణు లని పక్కనపెట్టి పెళ్ళితంతు ఆ కులం' వాళ్ళే జరుపు కోవడం ఉంది.

గిరిజనుల్లో వాళ్ళే జరుపుకుంటారు. పెళ్ళి బట్టలు, పెళ్ళి మంటపం అలంకరణ, పెళ్ళివేడుక నిర్వహించడం, పెళ్ళిపందిరి, పెళ్ళి విందు, ఇలా ప్రతి విషయంలో ఉపయోగించే వస్తువుల్లో స్థానికత తగ్గిపోయింది. మటి కుండలు, బుట్టలు, చాపలు ఇలాంటివి తప్ప.

ప్రేమ పెళ్ళిళ్ళు ఎక్కువయ్యాయి. అదే సమయంలో పరువు హత్యలు పెరిగిపపోయాయి. తక్కువ కులం వారు పెద్దకులాల అమ్మాయిని ప్రేమవివాహం చేసుకుంటే ఆ చిన్న కలం అతను బ్రతుకుతాడన్న నమ్మకం లేదు. మధ్య తరగతి కుటుంబాల్లో అమ్మాయికి బ్రతుకుకి భద్రత లేకుండా పోయింది. కొన్ని సంధర్భాల్లో సర్దుకుపోవటం ఉంది. అభిప్రాయాలు కలవక కొద్దికాలానికే విడిపోవడం కనిపిస్తుంది.

ఏమైనా పెళ్ళంటే నూరేళ్ళ పంట అనే సంస్కృతిలో మార్పు వచ్చింది. సంప్రదాయానికి ఆధునికతకు ఘర్షణ జరుగుతున్న కాలంగా చెప్పవచ్చు. ప్రపంచీకరణ మూలంగా వచ్చే వస్తుసముదాయం వల్ల కలిగే సౌకర్యా లన్ని కావాలి గాని తమ కులం ఆచారాలు మాత్రం కొన సాగాలి అనే భావం కనిపిస్తుంది. సర్వం జగన్నాథం అన్నట్లు ప్రపంచీకరణ అన్నీ దాచుకుని నట్టిట్లో మను షుల్లో ప్రతి విషయంలో మెసులుతుంటే ఆచారాలు, సంప్రదాయాలు నామమాత్రమే అయ్యాయి అనేది వాస్తవం.

బ్రాహ్మణులు చిన్న కులాల పెళ్ళిళ్ళు జరిపించటం నేడు చూస్తున్నాం. దళిత గోవిందాలు దళితవాడల కొస్తున్నాయి. మతాన్ని రక్షించుకొని, మతాంతరీకరణ జరగకుండా కాపాడుకునే పరిస్థితి ప్రపంచీకరణ తెచ్చింది.

పుట్టిన రోజులు, సమర్త, శ్రీమంతాలు, పెళ్ళి రోజు వేడుకలు ఇలా పలు అంశాలు పాతకాలపు సంప్రదాయ పద్ధతులు తగ్గిపోయి ఆధునికంగా వస్తున్న వస్తు సముదాయంతో జరుపుకోవటం ప్రపంచీకరణ సంస్కృతిగా చెప్పొచ్చు.

**పండగలు :**

ఋతువులను బట్టి, మతాన్ని బట్టి పండుగలు చేసుకునే సంస్కృతి ఇక్కడిది. నేడు ఈ పండుగలు కొన సాగుతూనే ఉన్నాయి. అయితే వాటిని జరుపుకునే పద్ధతిలో ప్రపంచీకరణ వస్తుజాలం వచ్చిచేరింది. ఉదా॥ దీపావళికి కాల్చేమందులు, వెలిగించే దీపాలు ఇలాంటివి చూసినపుడు ఇళ్ళదగ్గర కర్ర, కుదుగులు, పేడతో చేసు కునే దివిటీలు, సూరేకారం మొ॥ కలిపి చుట్టే మతా చారాలు, బాగా తగ్గిపోయాయి. దేశీయంగా రూపొందే శివకాశి మందులను చైనా నుంచి వచ్చే మందులు మింగేస్తున్నాయి. ఫలితంగా వాడుకలోకి కొత్త పదాలు చేరుతున్నాయి.

ఈ సంప్రదాయ పండుగలు ఇలా ఉండగా తల్లిరోజు, తండ్రిరోజు, పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇలా లెక్కకు మించి రోజులొచ్చాయి. ఈ సంస్కృతి అంతా పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతి అయింది. "తల్లికి బువ్వబెట్టి లోకానికి ఉపకారం చేసినట్లు" ప్రచారం చేసుకునే సంస్కృతికి వస్తున్న వైనం ఆందోళన కలిగించేదే తల్లిదండ్రునున అనాథల్లా వృద్ధాశ్రమాలలో చేర్పించటం ప్రపంచీకరణ తెచ్చిన సంస్కృతి.

ప్రతిపైసా వ్యాపారస్తుడిలా లెక్కచూసుకోవడం పెరిగింది. లాభం లేకుండా ఏ పనీ చేయకూడదనే సంస్కృతిని ఈ దేశనికి అలవాటు చేస్తుంది ప్రపంచీకరణ భావజాలం.

**చదువు :**

చదువుకి నిర్దిష్టమైన ప్రయోజనం ఉంది. అది కొద్దిమందికే పరిమతమై ఉంది. కొన్ని అంశాలకే పరిమితమై ఉంది. ఈ పరిస్థితిని సామ్రాజ్యవాద కాలంలో ఆంగ్లేయులు మార్చారు. చదువుని అందరికీ అన్నారు. చదువు చాలా అంశాలకి విస్తరించింది. చదువు ద్వారా ఉపాధి పొందే అవకాశాలు పెంచారు. అదే కాలంలో చదువుకు కొనుక్కునే స్థితికి తెచ్చారు. ప్రపంచీకరణ కాలం ఈ కార్య క్రమాన్ని ఇంకా వేగవంతం చేసింది. డబ్బున్న వారికే చదువులు అనేలా చేస్తుంది. పిండి కొద్ది రొట్టె, ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్లు చదువులు, ఉద్యో గాలు మారాయి. ఆంగ్లం ప్రాధాన్యం పెరిగింది. దేశీయ భాషలు దిగాలుగా జారిపోయే పరిస్థితి నేటి చదువుల సంస్కృతిలో కనిపిస్తుంది. దేశీయ భాషలు పేదలు, అట్టడుగు వర్గాల వారిలో ప్రభుత్వ బడుల్లో మాత్రమే కనిపిస్తుంది. ప్రపంచీకరణ ప్రభావానికి ప్రభుత్వం కూడా ఆంగ్ల పాఠశాలలు మొదలుపెట్టే పరిస్థితి ఏర్పడింది. మాతృభాషలు గాలిలో దీపంలా గాలికొదిలేసిన సంస్కృతి నేడు కనిపిస్తుంది. అదే సమయంలో కొత్తగా వస్త్రాన్న రంగాల్లో ముందుండి అవకాశాలు అందిపుచ్చుకుని దేశ పేరు నిలుపుతున్న పరిస్థితీ ఉంది.

**ఆటలు, పాటలు, బొమ్మలు :**

పిల్లల ఆటలు, పాటలు, ఆట వస్తువులు మారి పోయాయి. సంస్కృతిని అద్దంలా చూపించే ఈ అంశాల్లో స్థానికత అట్టడుగు వర్గాల్లో మాత్రమే కనిపిస్తుంది.పెద్దలని గౌరవించటం, పరిసరాలతో అనుబంధం సమాజంతో మెలగాల్సిన పద్ధతులు కుటుంబ విలువలు ఇలాంటివి ఈ ఆటపాటల్లో బొమ్మలాటల్లో కనిపిస్తాయి. ఈ పరిస్థితి తగ్గిపోతుంది కొత్త కొత్త ఆటలు వస్తున్నాయి. వాటి పేర్లు ఆటవస్తువుల పేర్లు ఆంగ్లంలోనే ఉంటున్నాయి. వీటి మీద పెద్ద వ్యాపారం నడుస్తుంది. ఆట వస్తువులు పిల్లల ఆరోగ్యానికి, తర్వాత పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించిన సంస్కృతి నేడు కనిపిస్తుంది. ఈ ఆటలు ప్రధానంగా పాశ్చాత్య దేశాల సంస్కృతికి అనువుగా రూపొందించబడినవి. దేశీయంగా రూపొందించే ఆటలు, పాటలు, బొమ్మలు మతసంబంధమైనవిగా ఉంటు న్నాయి. అభ్యుదయ ధోరణికి సంబంధించినవి పరి మితంగా ఉంటున్నాయి. అలాగే పిల్లలు పెద్దలు నుంచి నేర్చుకునే క్రమం తగ్గిపోతుంది. బొమ్మలు, పటాలు మొ॥వాటి ద్వారా, నెట్ నుంచి కంప్యూటర్, టాబ్, టి.వి, సినిమా, సెల్‌ఫోన్ మొ॥ వటిద్వారా నేర్చుకునే క్రమం పెరిగింది. సామాజిక సంబంధాలు, మానవీయ సంబం ధాలు, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయి.

లైంగిక విషయాలు :

లైంగిక విషయాలు ప్రపంచీకరణ వలన పెరిగిన సాంకేతికత వలన బహిరంగమైపోయాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరికీ అందుబాటులోకి లైంగిక అంశాలు వచ్చాయి. ఇదొక విపత్కర పరిస్థితి నేడు తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న సమస్య దేశ విదేశ బూతు చిత్రాలు, కథలు, సినిమాలు, విచ్చల విడిగా నియంత్రణ లేకుండా సెల్‌ఫోన్‌లలో వస్తున్నాయి. యువత, చిన్న పిల్లలు, ఆడపిల్లలు, మహిళలు అనేక అవమానాలకు గురయ్యే సంస్కృతి పెరిగింది. దీని వలన కొత్త పదజాలం చేరుతుంది. shit, fuck లాంటివి పల్లెల్లో సాధారణంగానే బూతులు వాడుతుంటారు. వారికి సరైన అవగాహన లేదులే అని ఇంతకుముందు అనుకునేవారు. నేడు అంతటా బూతుల సంస్కృతి పెరిగింది. లైంగిక విషయాలు చదువులో పాఠ్యాంశాలుగా చేర్చాలి అని చేర్చిన వాతావరణం నేడు కనిపిస్తుంది.

సినిమాలు :

దేశంలో సినిమా పెద్ద వ్యాపారం. సాంకేతిక, సంస్కృతి, పెట్టుబడి, సృజనాత్మకతతో ముడిపడిన కళారంగం చిత్ర పరిశ్రమ, కళావిలువలు, సంస్కృతి సంప్రదాయాలకు కొద్దిగానూ, వ్యాపార సూత్రాలకు అనువుగానూ సినిమా నడుస్తుంది. తెలుగు సినిమాలో కాలం మారేకొదీ సినిమా పరిశ్రమలో మార్పులు పెరుగుతున్నాయి. సినిమా పేరు, కథలు, సాంకేతిక సహకారం, యంత్రాలు, మార్కెటింగ్ అంశాల్లో హాలివుడ్ ఆదర్శంగా మారింది. ప్రపంచీకరణ నేపథ్యంలో హాలివుడ్ సినిమా సంస్థలు Paramount Pictures, Sony, Columbia, MGM, Waltdisney, Warner Brothers, Universal Pictures, 20th Centiory Fox Dream Work, Touch Stone Pictures, ఇలా పలు సంస్థ స్వామ్యం కుదుర్చుకుని చిత్రాలు నిర్మిస్తున్నాయి.

సినిమా పరిశ్రమ కొన్ని కులాల ఆధిపత్యాన్ని తగ్గించడం కొత్త పరిణామం. ఎక్కువ మందికి ఉపాధి కల్పించటం మరో అంశం. Multimedia, Computer Graphics సెల్‌ఫోన్‌తో కూడా చిత్రాలు తీసే పరిస్థితి. అవ్ లో సినిమాలు విడుదల చేసే కొత్త పరిజ్ఞానం వచ్చింది.

ఇలా సినిమా పెద్ద వ్యాపార పరిశ్రమగా ఎదిగింది. ఎన్నో రంగాలకి, ఎంతో మందికి అవకాశాలు కల్పించేదిగా మారింది.

సినిమా పేర్లు :

బాస్, మాస్, ఖైది నెంబర్ 150, లై, లక్కున్నోడు, మి.నోకియా, జనతా గ్యారేజ్, బ్రూస్‌లీ, టెంపర్, ఇడియట్, మిర్చి, టచ్ చేసి చూడు...... ఇలా సినిమా పేర్లలో సంభాషణలలో ఇప్పటికే తెలుగులోకలిసిపోయిన పరభాషాపదంతో పాటు ఆంగ్లపదాలని పాటల్లో సంభాషణల్లో కూడా వాడుతున్నారు.కథా సన్నివేశాన్ని బట్టి వాడటం ఒకటైతే అవసరం లేకపోయినా ఉపయోగించడం ఎక్కువయింది. బయటసమాజంలో కూడా సామాన్యజనం ఆంగ్లపదాలని వాడుతుండటం కనిపిస్తుంది.

తెలుగుదనం బూతద్దం వేసినా కనపడదు. తెలుగు సినిమాలో సినిమా పేరుల్లో పాటల్లో, మాటల్లో, దుస్తుల్లో, అలంకరణలో తెలుగుని ఆంగ్లం, ఇతర రాష్ట్ర భాషా పదాలు నలిపేస్తున్నాయి, ధ్వంసం చేసేస్తున్నాయ్. సంగీత వాయిద్యాల జోరు పాశ్చాత్య పరికరాల హెూరు ఎక్కువయింది. కుటుంబమంతా కలిసి కూర్చుని సినిమా చూసే వాతావరణం లేదు. ద్వంద్వ అర్థం వచ్చే మాటలు, కథానాయకిలని, స్త్రీలను, తక్కువ దుస్తుల్లో చూపించటం, ప్రేమ, శృంగార సన్నివేశాలు, హింస, లేదంటే భక్తి ఎక్కువైపోయింది. సామాన్య మానవులు చేసే పనుల్లా ఉండవు. సమిష్ఠిగా సాధించే కార్యాలుండవు కథానాయకుడు ఒక్కడే పదుల సంఖ్యలో ఉండే మనుషుల మీద అలవోకగా పోరాడతాడు. సగటు మనిషి జీవితంలో జరిగే సంఘటనలు కావవి. ప్రేక్షకులని ఊహాలోకాల్లో విహరించడం నేల విడిచి సాము చేయడం మాత్రమే కనిపిస్తుంది. ఎన్నో సామాజిక సమస్యలుంటే అది వస్తువులుగా కథలుగా తీసుకోవడం చాలా తక్కువ. కథానాయకుల

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

దుస్తులు, మేకప్, హెయిర్ స్టైల్ వాటి నిర్వహణకు అయ్యే ఖర్చు చుక్కల్లో ఉంటుంది. వారి విలాసవంతమైన జీవితాలు, చాలా మందికి ఆకర్షణగా నిలుస్తున్నాయి. తొందరగా అలా అయిపోవాలనే కోరిక తప్ప వాస్తవాలు ఆలోచించలేని స్థితికి ప్రేక్షకులని చేర్చుతున్న సంస్కృతి నేటి సినిమాది.

గ్లోబలైజేషన్ వలన స్థానిక సినిమాలు అంతర్జాతీయ మార్కెట్‌లోకి అంతర్జాతీయ చిత్రాలు స్థానిక సినిమాహాళ్ళకి చేరుకోవటం సులభమైంది. ఆయా సినిమాల సంస్కృతి, భాషకి చేరి తెలుగు సంకరమైపోతుంది.

సమాచార సౌకర్యాలు పెరిగాయి. ముఖ్యంగా సెల్‌ఫోన్, కంప్యూటర్, టాబ్‌లు పెరిగాయి. వాటి వలన వచ్చే పరిభాష పెరిగింది. ఇది మెల్లగా సామాన్య జనంలోకి చేరుతుంది. రెండు వైపులా పదునున్న కత్తిలాంటి ఈ యంత్రాలు మంచిగా ఉపయోగపడతూ చెడును చేరువ చేస్తున్నాయి. చెడు నడతలకి ప్రజను చేరువ చేస్తున్నాయి. ఈనాడు ఇంట్లో టి.వి., సెల్‌ఫోన్, కంప్యూటర్ విషయాల్లో చర్చలు, గొడవలు, ఆంక్షలు, సర్దుబాట్లు నడుస్తున్నాయి. ఈ వస్తువులు కొనుక్కోవడం, తమ దగ్గర ఉంచుకోవడం 'హోదా' అయ్యింది. సామాన్యులకి ఒక కలగా అయ్యింది.

వ్యాపార వర్గాలు ఎవరి ఆర్థిక స్థాయికి తగ్గ సరుకుని వారికి అందుబాటులోకి తెచ్చి మార్కెట్ చేసుకుంటున్నాయి. ఇలా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక భాషా రంగాలు అన్నింటినీ ప్రపంచీకరణ ప్రభావితం చేస్తుంది. ఎంతో వైవిధ్యమున్న ఈ దేశ సంస్కృతిని ఏకముఖంగా పాశ్చాత్యీకరణ దిశగా నడిపిస్తుంది. స్థూలంగా మాత్రమే కొన్ని రంగాల్లో కొన్ని అంశాల గురించి మాత్రమే ప్రస్తావించాను. దీని మీద విస్తృతంగా రాయటానికి చాలా అవకాశముంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. ప్రపంచీకరణ - మహిళలు : మాలిని భట్టాచార్య (ఎడిటర్), ప్రథమ ముద్రణ : జనవరి 2008, ప్రచురణ : ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్.
2. ఆర్థిక సంస్కరణల పేరిట సామ్రాజ్యవాదులకు దాసోహం, ముద్రణ : ఆగష్టు 1991, జనశక్తి ప్రచురణలు.
3. సర్వసమర్పణ : ఎ.బి.కె.ప్రసాద్, ముద్రణ : మార్చి 2002, ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్.
4. ఎవరికోసం ఈ ప్రపంచీకరణ - విద్యాభూషణ్, ముద్రణ : జనవరి 2003, దృష్టి ప్రచురణ, హైదరాబాద్.
5. ప్రజాసాహితి ప్రపంచీకరణ ప్రత్యేక సంచిక
6. AnAttack on India's Sovereignty: Aravind, First Edition : October 2002 New Vistas Publications, NewDelhi.